క్లుప్తంగా

ప్రపంచ జనాభా దినోత్సవం



చిన్నగూడూరు/దంతాలపల్లి/నెల్లికుదురు: ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం ఆయా మండల కేంద్రాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ.. చిన్న కుటుంబం చింతలేని కుటుంబం అని, కుటుంబ నియంత్రణ పాటించినప్పుడే ప్రపంచంలో జనాభాను అరికట్టవచ్చన్నారు. ఆయా కార్యక్రమాల్లో వైద్యులు కరుణాకర్, చైతన్య, వంశీకృష్ణ, సూపర్‌వైజర్లు వెంకటేశ్వర్లు, రాధారుమారి, ఏఎన్‌ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

నేటి బంద్‌ను విజయవంతం చేయాలి

తొర్రూరు/బయ్యారం: విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నేడు (బుధవారం) పాఠశాలలు, కళాశాలల బంద్ నిర్వహిస్తున్నట్లు పీడీఎస్‌యూ, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు మంగళవారం ప్రకటించారు. బంద్‌ను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు నేతకాని రాకేష్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు బందు మహేందర్, జిల్లా నాయకులు పట్ల మధు, దేవేందర్, నాయకులు అమీర్, అజీత్‌కుమార్ పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన ఎస్సైలు

మహబూబాబాద్ రూరల్: జిల్లాలోని గంగారం, సీరోలు పోలీసు స్టేషన్ల ఎస్సైలుగా విధుల్లో చేరిన దిలీప్, రమాదేవి మంగళవారం జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేశారు.

ఇనుప స్తంభానికి విద్యుత్ సరఫరా



గార్ల: మండలంలోని గోపాలపురం గ్రామంలో విద్యుత్ షాక్ వస్తూ ప్రమాదకరంగా ఉన్న ఇనుప విద్యుత్ స్తంభాన్ని వెంటనే తొలగించాలని ఎంపీటీసీ మాలోత్ వెంకట్‌లాల్ విద్యుత్ అధికారులను డిమాండ్ చేశారు. వర్షాకాలంలో ఈ విద్యుత్ స్తంభానికి మనుషులు, పశువులు తాకినప్పుడల్లా షాక్ వస్తుందన్నారు.

డిమాండ్లను నెరవేర్చాలి

మహబూబాబాద్ అర్బన్: మధ్యాహ్న భోజన కార్మికుల పెంచిన వేతనాలు అమలు చేసి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం ఎదుట టోకెన్ సమ్మె రెండో రోజు సీఐటీయూ నాయకులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఉపేందర్, నాగన్న, రుజన్య పాల్గొన్నారు.

పత్తిపంటల పరిశీలన

దంతాలపల్లి: మండలం తూర్పుతండా గ్రామ పంచాయతీ పరిధిలో రైతుల పత్తి పంటలను పెద్దముప్పారం క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి గాడిపల్లి సందీప్ మంగళవారం పరిశీలించారు.

ఆరో రోజుకు చేరిన జీపీ కార్మికుల దీక్షలు



సాక్షి నెట్‌వర్క్: గ్రామ పంచాయితీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని చేపట్టిన సమ్మె మంగళవారం 6వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా గ్రామ పంచాయితీ కార్మికులు అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు.

బస్టాండ్‌ను వినియోగంలోకి తేవాలి



కేసముద్రం: నిరుపయోగంగా మారిన ఆర్టీసీ బస్‌స్టేషన్‌ను తిరిగి వినియోగంలోకి తేవాలని సీపీఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్‌స్టేషన్‌ను సీపీఐ ఆధ్వర్యంలో నాయకులు సందర్శించి పరిశీలించారు. నాయకుడు పిన్నోజు బాలాచారి పాల్గొన్నాడు.

వైభవంగా 'సీత్లా' పండుగ

జిల్లా వ్యాప్తంగా గిరిజనులు మంగళవారం సీత్లా భవాని వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాడిపంటలు బాగా పండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని లంబాడీ గిరిజనులు తమ ఏడుగురు ఆరాధ్య దేవతలైన సీత్లా భవాని, దండి మేరమా యాడి, తుల్జా భవాని, మంత్రళ్, హింగ్లా, ధ్వాళ్ అంగళ్, కంకాళి అమ్మవార్లకు పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో దాటోడి పండుగను ప్రారంభించారు. - సాక్షి నెట్‌వర్క్



మహబూబాబాద్ రూరల్: బాబునాయక్ తండాలో వేడుకలు..



మరిపెడ రూరల్: మూలమర్రితండాలో జెడ్పీటీసీ సభ్యురాలు శారద



కురవి: జరుపులతండాలో పూజలు చేస్తున్న గిరిజనులు



దోర్నకల్: జోగ్యాతండాలో..



మహబూబాబాద్ రూరల్: గుండ్లబోడుతండాలో..



కొత్తగూడ: ముస్మితండాలో..



కేసముద్రం: బావోజీతండాలో..





బయ్యారం: జగ్గుతండాలో..



తొర్రూరు రూరల్: గుడిబండ తండాలో..



పెద్దవంగర: గీతండాలో..



గార్ల: పూసలతండాలో..



మహబూబాబాద్ రూరల్: సోమ్లాతండాలో వేడుకల్లో పాల్గొన్న నాయకుడు మురళీనాయక్

రైతు వ్యతిరేక కుట్రలు మానుకోవాలి

● ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

మహబూబాబాద్ రూరల్: రైతు వ్యతిరేక కుట్రలు చేస్తే రైతులు రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. రాష్ట్రంలో ఉచిత విద్యుత్ అవసరం లేదు అని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మంగళవారం మండలంలోని కంబాలపల్లి గ్రామంలో రైతులతో ఎమ్మెల్యే శంకర్ నాయక్ ధర్నా నిర్వహించారు. అనంతరం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణలో రైతులకు 3 గంటలు కరెంట్ ఇస్తే చాలు, కేసీఆర్ అనవసరంగా 24 గంటల ఉచితం ఇస్తున్నారని, అనవసరంగా ఉచితాలు ఇవ్వొద్దని రేవంత్ రెడ్డి మాట్లాడటం ఆయన అవివేకానికి నిదర్శనమన్నారు.



మహబూబాబాద్ రూరల్: దిష్టిబొమ్మ దహనం చేస్తున్న ఎమ్మెల్యే, నాయకులు

బయ్యారం: ఉచిత వ్యవసాయ విద్యుత్ సరఫరాపై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని గంధంపల్లి-కొత్తపేటలో దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ మండల కన్వీనర్ ఉప్పలయ్యయాదవ్, నాయకులు శరత్‌బాబు, రాజేష్, శ్రీను, పుల్లయ్య, బాలకృష్ణ, రవి పాల్గొన్నారు.

గుడుంబా స్వాధీనం

దంతాలపల్లి: మండలం తూర్పుతండా గ్రామపంచాయతీలో అక్రమంగా గుడుంబా కాస్తున్న వ్యక్తిపై మంగళవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు ఏఎస్సై గోపిచంద్, పోలీస్‌సిబ్బంది సోదాలు చేయగా గ్రామానికి చెందిన భూక్య బిచ్య వ్యవసాయ బావి వద్ద 100 లీటర్ల బెల్లం పానకం, 5లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని బిచ్చపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

ఆస్పత్రికి స్టూల్స్ వితరణ

గార్ల: బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు బండి సంజయ్ జన్మదినం సందర్భంగా మంగళవారం బీజేపీ నాయకులు స్థానిక సీహెచ్‌సీలో ప్లాస్టిక్ స్టూల్స్‌ను వితరణ చేశారు. కార్యక్రమంలో బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఆర్.విమల్‌కుమార్ జైన్, సీహెచ్‌సీ సూపరింటెండెంట్ రాజేష్, నాయకులు బుచ్చిబాబు, దేవా పాల్గొన్నారు.

నియోజకవర్గమే దేవాలయం

● ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

కురవి: దోర్నకల్ నియోజకవర్గం ఒక దేవాలయమని, ప్రజలందరు దేవుళ్లని, ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని అయ్యగారిపల్లి, చంద్యా తండా, తట్టుపల్లి గ్రామాల్లో ఆయన ప్రచారం నిర్వహించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో ఆయన మాట్లాడుతూ.. మచ్చలేకుండా పనిచేస్తున్న, ప్రజలకు సేవ చేసే భాగ్యం అందరికి రాదని, ఓటు వేసిన అందరి గౌరవాన్ని పెంచుతున్నానని తెలిపారు. బురద చల్లేందుకు ఒకరిద్దరు ఉంటారని, వాళ్లను పట్టించుకోనని తెలిపారు. కొందరు డబ్బు లిప్పించి, మద్యం పోయించి గొడవలు చేయించి లాభం పొందాలని కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు బజ్జూరి జ్యోత్స్నవెంకటరెడ్డి, గుగులోత్ పద్మనెహ్రూ, పోరెడ్డి రాంరెడ్డి, ఎంపీటీసీ పోతుగంటి వెంకన్న, ఎంపీపీ గుగులోత్ పద్మావతిరవి, వైస్‌ఎంపీపీ దొంగలి నర్సయ్య, ఉపసర్పంచ్ దూదిమెట్ల లింగన్న, అధికారులు, ప్రజాప్రతినిధులు రఫీ, సరస్వతీ, మహేష్, మంజుఖాన్, ముండ్ల రమేష్, గార్లపాటి వెంకటరెడ్డి, బజ్జూరి పిచ్చిరెడ్డి, తోటలాలయ్య నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

చెత్త ట్రాక్టర్‌ను అడ్డుకున్న జీపీ కార్మికులు



ట్రాక్టర్‌ను అడ్డుకున్న కార్మికులు

గార్ల: గార్ల పట్టణంలో అధికారులు బయట కూలీలను పెట్టి చెత్త ట్రాక్టర్‌ను తీసుకెళ్తుండగా సమ్మెలో ఉన్న పంచాయతీ కార్మికులు చెత్త ట్రాక్టర్‌ను అడ్డుకొని 2గంటలపాటు ధర్నా నిర్వహించారు. తమ సమస్యలు పరిష్కరించాలని 6 రోజులుగా పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తుండటంతో వీధుల్లో చెత్త పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతుంది. దీంతో సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, ఎంపీడీఓ జి.రవీందర్‌తో మాట్లాడి బయట కూలీలను పనికి పెట్టుకొని చెత్తను ట్రాక్టర్‌లో ఎత్తుతుండగా, విషయం తెలుసుకొని సమ్మెలో ఉన్న పంచాయతీ కార్మికులు వచ్చి ట్రాక్టర్‌ను పోనివ్వకుండా అడ్డుకొని ట్రాక్టర్ ఎదుట 2 గంటల పాటు బైటాయించారు. ఇట్టి విషయంపై ఎంపీడీఓను 'సాక్షి' వివరణ కోరగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పంచాయతీల్లో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు బయట కూలీలను పెట్టుకొని పారిశుద్ధ్య పనులు చేయిస్తామని తెలిపారు.

పల్లెలు పరిశుభ్రత వైపు అడుగులు వేయాలి

పెద్దవంగర/నర్సింహులపేట: పల్లెలు పరిశుభ్రత వైపు అడుగులు వేయాలని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ డిప్యూటీ కమిషనర్ నాగభూషణం అన్నారు. 2023 స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా మంగళవారం మండలంలోని అవుతాపురం గ్రామాన్ని ఆయన సందర్శించారు. గ్రామంలో ఆయన ఎంపీడీఓతో కలిసి గ్రామాన్ని కలియ తిరిగారు. గ్రామాల్లో తడి, పొడి వ్యర్థాలను వేరు చేసి ఎరువుగా మార్చడం, ఇంటింటికి ఇంకుడు గుంతల నిర్మాణం నూటికి నూరుశాతం అమలయ్యేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సల్దెండి ముంజుల సుధాకర్, ఎంపీఓ సత్యనారాయణ, ఈఎల్‌పీఓ షరీపుద్దిన్, ఎస్‌బీఎం కోఆర్డినేటర్ రవి, శ్రావణ్, హెచ్‌ఎం భిక్షపతి, ఈసీ సురేష్, జీపీ కార్యదర్శి తాజుద్దీన్ పాల్గొన్నారు.



పెద్దవంగర: అవుతాపురంలో అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్ నాగభూషణం

విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలి



మాట్లాడుతున్న వేణుగోపాలచారి

కొత్తగూడ: విద్యుత్ వినియోగ దారులకు సమస్యలు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత ట్రాన్స్‌కో సిబ్బందిపై ఉందని సీజీఆర్ఎఫ్ చైర్మన్ వేణుగోపాలాచారి అన్నారు. మండల కేంద్రంలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన వినియోగదారుల సదస్సులో ఆయన మాట్లాడారు. సిబ్బంది, వినియోగదారులు సంస్థకు రెండు కళ్ల వంటి వారన్నారు. బిల్లులు ఎక్కువ రావడం, సరఫరాలో లోపాలు లాంటి సమస్యలను స్థానికంగా వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అనంతరం వినియోగదారుల నుంచి 18 ఫిర్యాదులు రాగా 6 సమస్యలను వెంటనే పరిష్కరించారు. స్థానిక సర్పంచులు వేణుగోపాలాచారిని శాలువాతో సత్కరించారు. సదస్సులో సీజీఆర్ఎఫ్ సభ్యులు చరణ్‌దాస్, నరేందర్, ఎస్ఈ నరేష్, ఎస్ఏఓ సంతోష్, డీఈ విజయ్, ఏడీఏ కవిత, ఏఏఓ రమేష్, ఏఈ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

బయ్యారం: మండలంలోని జగ్గుతండా పంచాయతీ పరిధిలో రూ.18.12లక్షల జెడ్పీ నిధులతో నిర్మించనున్న పలు రహదారుల నిర్మాణాలకు మంగళవారం జెడ్పీ చైర్‌పర్సన్ బిందు శంకుస్థాపన శిలాఫలకం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చలపతిరావు, సొసైటీ చైర్మన్ మధుకర్‌రెడ్డి, సర్పంచ్ రమేష్, ఎంపీటీసీ కుమారి, ఎంపీఓ వెంకటరమణ, ఉపసర్పంచ్ వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ బిందు

సంక్షిప్త సమాచారం

వారోత్సవాల ర్యాలీ

చిన్నగూడూరు: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పాఠశాల విద్యార్థులు మంగళవారం ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రెహమాన్, ఉపాధ్యాయులు కొలిపాక శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రైవేట్ స్కూల్స్‌పై చర్య తీసుకోవాలి

కేసముద్రం: నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ స్కూల్స్‌పై చర్య తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి శరత్ డిమాండ్ చేశారు. మంగళవారం ఎమ్మార్సీ భవన్‌లో మండల కోఆర్డినేటర్ షేక్ ఖాదర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. నాయకులు సందీప్, గణేష్, చింటు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులు

కురవి: ఆరు రోజులుగా జీపీ కార్మికులు సమ్మె చేస్తున్న నేపథ్యంలో మండల కేంద్రంలో చెత్తాచెదారం పేరుకపోవడంతో పంచాయతీ కార్యదర్శి దివాకర్ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. మంగళవారం గ్రామంలో పేరుకపోయిన చెత్తాచెదారాన్ని కూలీలను ఏర్పాటు చేసి ఎత్తిపోయించారు.

పోడు రైతులందరికీ పట్టాలివ్వాలి

కేసముద్రం: అర్హులైన పోడు రైతులందరికీ ప్రభుత్వం పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వాలని సీపీఎం మండల కార్యదర్శి మోడెం వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో కిషన్, సావిత్ర, ఎల్లయ్య, యాకయ్య పాల్గొన్నారు.

విచారణ జరిపి న్యాయం చేయాలి

గార్ల: పోడు భూముల పట్టాల పంపిణీపై సంబంధిత జిల్లా అధికారులచే సమగ్ర విచారణ జరిపి అసలైన పోడు రైతులకు న్యాయం చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంగళవారం ఎమ్మెల్యే బానోత్ హరిప్రియను కలిసి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో పోడు రైతులు నక్క నరసింహారావు, వాసం రాజారత్నం, తాటి రాజయ్య ఉన్నారు.

అంగన్‌వాడీ సెంటర్‌లో చోరీ

దంతాలపల్లి: మండలం బొడ్లాడ గ్రామంలో గల అంగన్‌వాడీ సెంటర్‌లో సోమవారం రాత్రి చోరీ జరిగినట్లు సూపర్‌వైజర్ సుధారాణి మంగళవారం తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంగన్‌వాడీ టీచర్, ఆయాలు సెంటర్‌కు వచ్చే సరికి వేసిన తాళం తొలిగించి ఉంది. లోపలికి వెళ్లి చూసే సరికి 4ట్రేల గుడ్లు, 4కేజీల కందిపప్పు, 8 ఆయిలు ప్యాకెట్లు చోరీ జరిగినట్లు గుర్తించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

ప్రతిభ చాటిన విద్యార్థులు

తొర్రూరు రూరల్: ఇండియన్ ఒలంపిక్ భాగంలో నిర్వహించిన స్టేట్ లెవల్ పోటీ పరీక్షల్లో సెయింట్ మేరీస్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు ప్రతిభను మంగళవారం చాటారు. గారేపెల్లి రేవిత, లాస్య, కిరణ్‌లు స్టేట్ ర్యాంక్‌లను సాధించారు. హెచ్‌ఎం సిస్టర్ జయప్రద, ఇతర ఉపాధ్యాయులు ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందించారు.

మెడిసిన్ కిట్ల అందజేత

గూడూరు: మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలోని 9వ, 10వ తరగతి చదువుతున్న విద్యార్థినులకు మెడిసిన్ కిట్లను మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి ఆర్. రజిత, ఆయుష్‌శాఖ సిబ్బంది సంజీవరావు, హెచ్‌ఎం సాయిబాబు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

కురవి: విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈసందర్భంగా సంఘం మరిపెడ డివిజన్ కార్యదర్శి గంధసిరి జ్యోతిబసు మాట్లాడుతూ.. మూత్రశాలలు, మరుగుదొడ్లు లేవన్నారు. స్కూల్స్‌కు వెళ్లేందుకు బస్సు సౌకర్యాలు లేవని తెలిపారు. అనంతరం ఇన్‌చార్జ్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు వీరేందర్, మహేష్ పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్‌పై చర్య తీసుకోవాలి

దోర్నకల్: మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో బాలికలకు సరైన వసతులు కల్పించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రిన్సిపాల్‌పై చర్య తీసుకోవాలని ఏఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మాగం లోకేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోత్ సూర్యప్రకాష్ మంగళవారం డిమాండ్ చేశారు. బుధవారం విద్యా సంస్థల బంద్‌కు పిలుపునిచ్చినట్లు తెలిపారు.

భూ వివాదంలో వ్యక్తి అరెస్ట్

తొర్రూరు: భూవివాదాల్లో తలదూర్చి భూములు కొన్నవారిని బెదిరిస్తున్న కేసులో ఓ వ్యక్తిని అరెస్ట్ చేసిన ఘటన మంగళవారం డివిజన్ కేంద్రంలో చోటు చేసుకుంది. ఎస్సై గంగ్రాతి సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన ఘణపురం సోమయ్యను మండలంలోని రెవెన్యూ రికార్డులలోని లోపాలను సాకుగా చూపి సామాన్యుల భూములపైకి వెళ్లి పలువురిపై దౌర్జన్యానికి పాల్పడ్డాడు. మున్సిపాలిటీ అనుమతి లేకుండా సదరు భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టగా ఇదేమని ప్రశ్నించిన వారిని కులం పేరిట కేసులు పెడతానని బెదిరించాడు. ఈ వ్యవహారంలో రావుల శ్రీనివాస్ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు కేసు నమోదు అరెస్టు చేశారు. సోమయ్యపై గతంలో 10 కేసులు ఉండగా రౌడీషీట్ తెరిచినట్లు ఎస్సై తెలిపారు.

ప్రచారపోస్టర్ల ఆవిష్కరణ

దోర్నకల్: మహబూబాబాద్‌లో ఈనెల 15న జరిగే ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్స్ వర్క్‌షాప్‌కు సంబంధించిన ప్రచార పోస్టర్‌ను మంగళవారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నీలం రమేష్, కోశాధికారి చారి, తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



వెంకన్న, అధ్యక్షుడు

గార్ల: గార్ల మండల బీఎస్పీ పార్టీ మండల నూతన కార్యవర్గాన్ని మంగళవారం గార్లలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా అజ్మీర వెంకన్న, ఉపాధ్యక్షుడిగా మల్లేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా అంగోత్ రామ్‌కుమార్, కార్యదర్శిగా సుధాకర్, మీడియా ఇన్‌చార్జ్‌గా హాలావత్ వాగ్యా, పార్టీ యూత్ అధ్యక్షుడిగా వాంకుడోత్ సంతోష్, ఉపాధ్యక్షుడిగా బానోత్ జీవన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పార్టీ ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షుడు బాదావత్ ప్రతాప్ వెల్లడించారు.

పాఠ్యపుస్తకాల పంపిణీ

మహబూబాబాద్ రూరల్: మండలంలోని కంబాలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నోటుపుస్తకాలు పంపిణీ చేశారు. హెచ్‌ఎం రమేష్ బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరామర్శ

గంగారం: మలివిడత ఉద్యమ నాయకుడు మండలంలోని దుబ్బగూడెం గ్రామానికి చెందిన ఈసం సమ్మయ్య తండ్రి పైసయ్య మంగళవారం మృతి చెందాడు. మృతదేహంపై ములుగు జెడ్పీ చైర్‌పర్సన్ నాగజ్యోతి పూలమాల వేసి నివాళులర్పించారు.

పాత పెన్షన్ సాధనకు కృషి చేయాలి



పెద్దవంగర/గూడూరు: పాత పెన్షన్ సాధనకు ఉద్యోగ సంఘాల నాయకులు తోడ్పాటు అందించాలని టీఎస్ సీపీఎస్ఈయూ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీకాంత్, గూడూరు సంఘం మండల అధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ కోరారు. సంఘం ఆధ్వర్యంలో పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్రకు సంబంధించిన వాల్‌పోస్టర్లను మంగళవారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. పాతపెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర ఈ నెల 16 జోగులాంబ గద్వాల్ జిల్లాలో ప్రారంభమై 20 న జిల్లా కేంద్రానికి చేరుకుంటున్న సందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు చిక్కాల సతీష్, గుర్రం శేఖర్, నాయకులు సురేష్, జనార్దన్, హెచ్‌ఎం కాంతారావు, మల్లేష్ పాల్గొన్నారు.